క్లుప్తంగా

విత్తన దుకాణాల తనిఖీ

రాజాపేట : మండల కేంద్రంలోని విత్తనాల దుకాణాలను మంగళవారం వ్యవసాయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు పరిశీలించారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా స్క్వాడ్ టీమ్, సహాయ వ్యవసాయ సంచాలకులు భువనగిరి దేవ్‌సింగ్, యాదగిరిగుట్ట, రాజాపేట వ్యవసాయ అధికారులు రాజేష్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే

భువనగిరి : మండలంలోని తుక్కాపురం, నాగిరెడ్డిపల్లి,ఎంబావి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు జనగాం పాండు, నాయకులు యశీల్, సర్పంచ్ కవి తారాఘవేందర్‌రెడ్డి, నోముల పద్మ, రమేష్, వీరేష్, సత్యనారాయణ, మల్లేష్, మహేష్ పాల్గొన్నారు.

మహాసభల కరపత్రం విడుదల


కరపత్రాన్ని విడుదల చేస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

ఆలేరురూరల్ : భువనగిరి పట్టణంలో ఈనెల 17, 18తేదీల్లో ఆలిండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర మూడో మహాసభలు నిర్వహించనున్నట్లు బార్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు రావుల రవీందర్ తెలిపారు . మంగళవారం పట్టణంలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో మహా సభకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. మహాసభలకు సుప్రీం కోర్టు రిటైర్డ్ జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ ముఖ్యఅతిథిలుగా పాల్గొంటున్నారని అన్నారు. న్యాయ వ్యవస్థ అనే అంశంపై సెమినార్ నిర్వహిస్తున్నట్లు, దాదాపు సభకు 400మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి జిల్లా కోర్టు ఏజీపీఏ గొట్టిపాముల బాబారావు, శ్రీహరి, పెంట రమేష్, రవికుమార్, గణేష్, హరికృష్ణ, ఉమాపతి, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి

చౌటుప్పల్: ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేయాలి మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఏఈఓ వెన్నెల, మార్కెట్ అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన బిల్లులు చెల్లించాలి


డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు ఆధ్వర్యంలో డీఈఓ నారాయణరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంచాల మధు మాట్లాడుతూ గతేడాది సెప్టెంబర్ నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు వెంకటమ్మ, పద్మ, జ్యోతి, అమృత, అంజమ్మ, సాలమ్మ, శివమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న కౌన్సిలర్ మల్లారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని సీతావానిగూడెం గ్రామానికి చెందిన దేవరాయ లింగస్వామికి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.32వేల చెక్కును మంగళవారం స్థానిక కౌన్సిలర్ సామల మల్లారెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, కిరణ్, బాలరాజు, బాలకృష్ణ పాల్గొన్నారు.

ఇంటర్ ఫస్టియర్‌లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

మోత్కూరు : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలల్లో ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని మోత్కూరు గురుకుల కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.సైదిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 15 వరకు గడవు ఉందని తెలిపారు.

హైలెవల్ బ్రిడ్జి పనులు షురూ

- పెద్దకందుకూరు–తాళ్లగూడెం గ్రామాల మధ్య ప్రవహించే వాగుపై రూ.3.37 కోట్లతో నిర్మాణం
- తీరనున్న ప్రయాణికుల ఇబ్బందులు


పెద్దకందుకూరు–తాళ్లగూడెం మధ్యలో మొదలైన హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పెద్దకందుకూరు–తాళ్లగూడెం గ్రామాల మధ్య ప్రవహించే వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. ప్రతి ఏడాది వర్షాకాలంలో వాగు ఉప్పొంగి, చెరువులు అలుగులు పోస్తుండడంతో పరిసర గ్రామాల ప్రజలు, విద్యార్థులు ఈ మార్గం గుండా రాకపోకలు కొనసాగించలేక ఇ బ్బందులు పడేవారు. ఇంతకుముందు ఇక్కడ కల్వ ర్టు నిర్మించినప్పటికీ గతంలో కురిసిన వర్షాలకు అది పూర్తిగా కొట్టుకుపోయింది. దీంతో బ్రిడ్జి నిర్మాణానికి పూనుకున్నారు. పెద్దకందుకూరు–తాళ్లగూడెం గ్రామాల మధ్య వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రూ.3.37 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. వర్షాకాలంలో వాగును దాటలేక ఆయా గ్రామాల ప్రజలు బాహుపేట గ్రామం నుంచి హైదరాబాద్–వరంగల్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా చుట్టూ తిరిగి అదనంగా 15 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఈ బ్రిడ్జి నిర్మాణంతో వర్షాకాలంలో యాదగిరిగుట్ట మండలంలోని కాచారం, యాసోజిగూడెం, కుమ్మరిగూడెం, బాహుపేట, తాళ్లగూడెం గ్రామస్తులు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు, పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదాద్రికి వచ్చేందుకు మార్గం సుగమం కానుంది.

దూరభారం తగ్గుతుంది



పెద్దకందుకూరు–తాళ్లగూడెం గ్రామాల మధ్యన వాగుపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన దూర భారం తగ్గుతుంది. వర్షాకాలంలో వాగు దాటి రాకపోకలు సాగించలేం. మండల కేంద్రానికి వెళ్లాలంటే బాహుపేట నుంచి వయా జాతీయ రహదారి గుండా వంగపల్లి మీదుగా ప్రయాణించాల్సి వస్తుంది. బ్రిడ్జి నిర్మాణానికి కృషిచేసిన ప్రభుత్వ విప్ సునీతకు ధన్యవాదాలు తెలపుతున్నాం.

– కవిడె మహేందర్, బాహుపేట

ఇబ్బందులు తొలగిపోతాయి



హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంతో ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు సంబంధించిన అవస్థలు తొలగిపోతాయి. మరీ ముఖ్యంగా వర్షాకాలంలో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నప్పుడు ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే చాలా కష్టంగా ఉండేది. వాహనదారులు, ప్రయాణికులు వాగును దాటలేక తీవ్ర ఇబ్బందులు పడేవారు. ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణంతో ప్రయాణికుల బాధలు తీరనున్నాయి.

– గుర్రం మహేందర్, పెద్దకందుకూరు

మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి

- ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి


మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

సంస్థాన్ నారాయణపురం: మహిళల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మహిళా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా రాష్ట ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. దండుగ అనుకున్న వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. అన్నిరంగాల్లో రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని పథకాలు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్నారన్నారు. ప్రజలు బీఆర్‌ఎస్‌కు అండగా నిలవాలన్నారు. అనంతరం చేనేత కార్మికులకు చెక్కులు అందజేశారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చిన మహిళలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు గుత్త ఉమాదేవి, పల్లె కల్యాణి, సుజాత, శ్వేత జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, నారాబోయిన స్వరూప, చౌటుప్పల్ మున్సిపాలిటీ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, ఏపీడీ జోజప్ప, ఏపీఎం యాదయ్య, గడ్డం వెంకటయ్య, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

సంస్థాన్ నారాయణపురం: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పలు కాలనీల్లో ఆయన పర్యటించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

పాస్‌బుక్‌లు ఇప్పించాలని వినతి

సంస్థాన్ నారాయణపురం: రాచకొండ ప్రాంతంలో అసైన్డ్ కమిటీ ఆమోదం మేరకు పట్టాలు ఇచ్చిన రైతులకు డిజిటల్ పాస్‌బుక్‌లు ఇప్పించాలని కోరుతూ పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మందుగుల బాలకృష్ణ, భూపని జంగయ్య, పులమోని భిక్షపతి, ఉప్పరగోని యాదయ్య, గట్టు గోపాల్, రాజమ్మ, లింగయ్య, అంజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి


భువనగిరిటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి


బోనాలు, బతుకమ్మలతో ప్రజాప్రతినిధులు, అధికారులు

భువనగిరిటౌన్ : మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పట్టణంలోని ఏకే ప్యాలెస్‌లో నిర్వహించిన మహిళా సంక్షేమ దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన గొప్ప నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. మహిళా సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికి మార్గదర్శిగా నిలిచిందన్నారు. మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ అమరేందర్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అమరేందర్ గౌడ్, ఎంపీపీలు నరాల నిర్మల, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, ఎస్సీ సంక్షేమ శాఖ ఈడీ శ్యామసుందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ స్వరాజ్యం, ప్రజా ప్రతినిధుల పాల్గొన్నారు.

వలిగొండ : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఏకే ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 2 టీచర్ గూనుగుంట్ల బాలవిజయను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సన్మానించారు.

సమస్యల పరిష్కారానికి కృషి

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని 4వ వార్డులో వీధులను తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే వార్డులోని డ్రెయినేజీలు, అంతర్గరోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వార్డుల్లో వందశాతం మౌలిక వసతుల కల్పిస్తూ మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆయన వెంట కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి, గుండు మధు, దేవరాయకుమార్, కుడికాల బలరాం, సతీష్, యాదయ్య ఉన్నారు.

ఆశ వర్కర్లకు పనిభారం తగ్గించాలి


కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఆశ వర్కర్లు

భువనగిరిటౌన్ : ఆశ వర్కర్లకు పనిభారం తగ్గించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. మండలంలోని హన్మాపురం ఆశకార్యకర్త అనితకు సెలవు ఇవ్వకుండా తన భర్త మృతికి కారణమైన వైద్యులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఆశ వర్కర్స్ యూనియన్ అధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు అందించిన అశ కార్యకర్తలకు పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి కసగొని లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, కోశాధికారి పుష్ప, జిల్లా నాయకురాలు బొల్లెపల్లి జ్యోతి, అలివేలు, కల్పన, మల్లీశ్వరి, ప్రమీల,లింగ లక్ష్మి, రేవతి పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు అందజేయాలి


వినతిపత్రం అందజేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ఆలేరురూరల్ : రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సకాలంలో సబ్సిడీపై అందజేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల భిక్షపతి, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు కల్లెపు అడవయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐకి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయాలన్నారు. వానాకాలం సీజన్‌లో రైతులకు కొత్త రుణాలు అందజేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి సహదేవ్, ప్రజా సంఘాల నాయకులు మావిడాల బాలమల్లేష్, స్వామి, సిద్దులు, రాందాస్ శ్రీశైలం, నవీన్, కుమార్ మురళి, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లోనే సంపూర్ణ పోషకాలు


మాట్లాడుతున్న ఏడీఏ పద్మావతి

తుర్కపల్లి: చిరుధాన్యాల్లోనే సంపూర్ణ పోషకాలు ఉంటాయని ఏడీఏ పద్మావతి అన్నారు. మంగళవారం మండలంలోని వాసాలమర్రి గ్రామ పరిధిలోగల అరుణ్‌తేజ్ వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన రైతు నేస్తం, పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి సంఘం లిమిటెడ్ నాల్గవ వార్షికోత్సవ మహాసభలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యం ఉండాలంటే ప్రతిఒక్కరూ చిరుధాన్యాలు తినాలన్నారు. ఈ కార్యక్రమంలో పిలుపు సంస్థ వ్యవస్థాపకులు జనార్దన్, ఏఓ దుర్గేశ్వరీ, రైతు నేస్తం అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి, రమ్య, పెంటమ్మ, రైతు నేస్తం కోఆర్డినేటర్ కృష్ణ, మంగమ్మ, కరుణాకర్, స్వరభారతి మేనజర్ లక్ష్మి, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని మండలంలోని బూరుగుపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సంతోషి కుమారి కోరారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న 16మంది విద్యార్థులతో పాటు అదే పాఠశాలలోని ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులు సైతం తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో ఉన్న వాటర్‌ప్లాంట్ ఆరు నెలలుగా మరమ్మతులకు గురికావడంతో విద్యార్థులు ఇంటి నుంచే బాటిళ్లతో తాగునీరు పాఠశాలకు వెంట తెచ్చుకుంటున్నారని ఆమె తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే వాటర్‌ప్లాంట్ మరమ్మతులు చేయించి విద్యార్థుల దాహం తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'పార్టీ నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తాం'

ఆత్మకూరు(ఎం): కాంగ్రెస్ పార్టీ నిర్ణయానికి కట్టుబడి పని చేస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఐక్యమత్యంతో పనిచేయడం వల్లనే మెజారిటీ సర్పంచ్‌లను, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీ, పీఏసీఎస్ చైర్మన్ స్థానాలను గెలుపించుకున్నామన్నారు. నియోజక వర్గంలో కొందరు నాయకులు రహస్య మంతనాల పేరుతో సమావేశాలను నిర్వహించి కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారన్నారు. సమావేశంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, కందడి అనంతరెడ్డి, ముద్దసాని సిద్దులు, కట్టెకోల హన్మంతు గౌడ్, కోరె మల్లేశం, గుండెగాని అయిలయ్య, యాస సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధితులను ఆదుకోవాలని తహసీల్దార్‌కు వినతి

వలిగొండ : గొర్రెల్లి,కొత్తగూడెం రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో ఇళ్లు, భూములు కోల్పోతున్న బాధితులకు నిలువ నీడా లేకుండా పోతుందన్నారు. బాధితులకు మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం చెల్లించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేముల టెండూల్కర్, పాక పద్మ, పాక సత్తయ్య, పాక శ్రీశైలం, పాక శ్రీనివాస్, అనిత, బాలమణి పాల్గొన్నారు.

వైభవంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం


చౌటుప్పల్ : కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు

చౌటుప్పల్ : మండలంలోని లింగోజిగూడెం గ్రామంలో మంగళవారం రేణుకాఎల్లమ్మ కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ రమనగోని శంకర్ పాల్గొని పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, బుచ్చయ్య, దాసోజు భిక్షమాచారి, గణేష్, ఐలయ్య, రంగయ్య, అంజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, మందోరి సురేష్, గాలయ్య, యాదయ్య, మల్లేషం, నర్సింహ, కృష్ణ, యాదయ్య, ఎర్ర నర్సింహ, అంజయ్య పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని మాదాపూర్ గ్రామంలో ఎల్లమ్మ పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పారిశ్రామిక వేత్త చింత బాలయ్య ఆధ్వర్యంలో మంగళవారం బోనాన్ని సమర్పించారు. అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. అనంతరం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నేత, గట్టు నిఖిల్, మండల రైతుల సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహులు, చింతరాజు, మాజీ సర్పంచ్ హరినాయక్, వెంకటేశం గుప్తా, చింత శ్రీనివాస్, కీసర గుట్ట దేవాలయ చైర్మన్ రమేశ్, కొమురయ్య, నరేశ్ పాల్గొన్నారు.

రైతులకు సంకెళ్లు వేయడం బాధాకరం


బాలరాజును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట : ట్రిపుల్ ఆర్ బాధిత రైతుల చేతులకు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకురావడం బాధాకరమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు కోసం ప్రభుత్వ భూములు కాకుండా పేద రైతుల భూములు తీసుకోవడం దుర్మార్గమన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న రైతులను అరెస్ట్ చేసి కేసులు పెట్టడం కేసీఆర్ నిరంకుశపాలనకు నిదర్శనమన్నారు. ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆలేరు మండలం కొలనుపాక బీఆర్‌ఎస్ 13వ వార్డు సభ్యుడు అమృతం బాలరాజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య బాలరాజుకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి శివారులోని స్వర్ణగిరిపై నూతనంగా నిర్మించిన సీతారామాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. యాదగిరిగుట్ట విశ్రాంత ప్రధానార్చకులు కారంపూడి నరసింహాచార్యుల పర్యవేక్షణలో నిత్య పారాయణములు, మూలమంత్ర ఆదివాస హోమాలు, ఫల, పుష్ప, శయ్యాదివాస పూజలను నిర్వహించారు. ఈ నెల 14న శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయరుస్వామి ఆధ్వర్యంలో యంత్ర స్థాపన, విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామదాసు సేవాసమితి అధ్యక్షుడు ఉండ్ర లింగారెడ్డి, ఎంపీటీసీ ఉండ్ర భాగ్యమ్మ, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు ఫర్నీచర్ బహూకరణ

వలిగొండ : మండలంలోని ఎం.తుర్కపల్లిలోని ప్రభుత్వ పాఠశాలకు మంగళవారం స్ట్రీట్ కాజ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రూ.30 వేల విలువగల ఫర్నీచర్, కంప్యూటర్ పరికరాలు, ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పలుసం చందు ప్రకాష్ గౌడ్, ఉపాధ్యాయులు ఉక్కుర్తి లక్ష్మణ్, కవిత, లింగయ్య, ప్రవీణ్ కుమార్, కుమారాస్వామి, సంజీవ, రాణి, సంస్థ సభ్యులు ప్రగతి, తరుణ్ రెడ్డి, వినిద్య, దీక్షిత పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల భూములను పరిరక్షించాలి

రాజాపేట : మండలంలోని బేగంపేట గ్రామంలోని పేదలకు ప్రభుత్వం ఇచ్చిన భూములను పరిరక్షించాలని సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం అన్నారు. మంగళవారం బేగంపేట గ్రామంలో పేదల భూమిని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూల పోచయ్య, మూల హరినాథ్, దేవి సత్తయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ డౌన్

- కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తుదారులకు తప్పని ఇబ్బందులు


తహసీల్దార్ కార్యాలయం ఎదుట బారులుదీరిన దరఖాస్తుదారులు

అడ్డగూడూరు : సర్వర్‌డౌన్‌తో అడ్డగూడూరు మండల తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి మంగళవారం నిరీక్షణ తప్పలేదు. విద్యాసంస్థలు పునఃప్రారంభం కావడంతో కుల, ఆదాయ , నివాస ధ్రువపత్రాల కోసం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన వారికి ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందని పలువురు దరఖాస్తుదారులు వాపోతున్నారు. దీంతో పాటు బీసీలకు ప్రకటించిన రూ.లక్ష ఆర్థికసాయానికి సంబంధించిన దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. వారు కూడా తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ డౌన్ కావడంతో పడిగాపులు గాయాల్సి వస్తోంది. సమస్యను వెంటనే పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉండగా మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు ఒక్కటే మీ సేవ కేంద్రం ఉండడంతో వివిధ ధ్రువపత్రాల కోసం దరఖాస్తుదారులు మీ సేవా కేంద్రం వద్ద బారులుదీరుతున్నారు. మండల కేంద్రంలో మరోక మీ సేవ కేంద్రం ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని జంఖానాగూడెం చౌరస్తా వద్ద జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ పనులను మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు కిరణ్ కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ జిట్టా వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు కిషన్‌గౌడ్ ఉన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన అంజమ్మకు మంజూరైన రూ.1. 50 లక్షల ఎల్‌ఓసీని అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ర్మన్ ఆంజనేయులు, రైతు సమన్వయ సమితి జిల్లా కో ఆర్డినేటర్ అమరేందర్, రాజేష్, పాండు పాల్గొన్నారు.


అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

చౌటుప్పల్ : మండలంలోని తంగడపల్లి గ్రామంలో మాల కులస్తుల కోసం శ్మశానవాటిక ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం కౌన్సిలర్లు అంతటి విజయలక్ష్మీబాలరాజు, ఆలె నాగరాజుల ఆధ్వర్యంలో కాలనీవాసులు మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చేపూరి వెంకటేశం, కట్ట సాయి, గోవర్ధన్, ఉదయ్ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మాధవ నగర్ కాలనీకి చెందిన 533 సర్వేనంబర్ లో ఆక్రమణకు గురైన భూమిని కాపాడాలని కోరుతూ కాలనీవాసులు మంగళవారం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కలకుంట్ల రమేశ్, గంజి చంద్రయ్య, బాలకృష్ణ, చంద్రశేఖర్, భోగ గణేశ్, భాస్కర్, అంబదాస్, మహేశ్, సుధాకర్, నర్సింహ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన తొర్పునూరి రమేష్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో రూ.30వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో బత్తుల విప్లవ్ కుమార్, రమేష్, శ్రీనివాస్, టీఎస్.గౌడ్, పాండు, రాజశేఖర్‌రెడ్డి, లింగస్వామి పాల్గొన్నారు.

గడ్డం మాసిరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

వలిగొండ : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గడ్డం మాసిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఏదుళ్లగూడెం గ్రామంలో నిర్వహించిన గడ్డం మాసిరెడ్డి అంత్యక్రియల్లో ఆయన పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్, బడుగు సత్యనారాయణ, తుమ్మల నర్సయ్య , కందాల రామ కృష్ణ రెడ్డి, ఉలిప్ మల్లేశం, వెంకట్ రెడ్డి, పాశం సతిరెడ్డి, పల్లెర్ల సుధాకర్, శ్రీకాంత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలకు సెలవులు ప్రకటించాలి

ఆలేరురూరల్ : రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు మరో వారం రోజుల పాటు సెలవులు ప్రకటించాలని తెలంగాణ ఆర్వీఐ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖుర్షిద్ పాషా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఎండలు అధికంగా ఉన్న కారణంగా పిల్లలు ఎండల వేడిమిని తట్టుకోకపోతున్నారన్నారు.

చేనేత కార్మికులు బీమా చేయించుకోవాలి

చౌటుప్పల్ : చేనేత కార్మికులు సామూహిక జీవిత బీమా చేయించుకోవాలని చేనేత సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ కందగట్ల భిక్షపతి అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం బీ మా చేయించుకున్నవారికి ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రం నర్సింహ, నాయకులు నల్ల నర్సింహ కాటబత్తిని భీమయ్య విఠల్ పాల్గొన్నారు.